నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి : ఎస్పీ కిరణ్ ఖరే

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18 : నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ కిరణ్‌ఖరే సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ, స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై ఎస్పీ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా అధికారులంతా విజిబుల్ పోలీసింగ్‌కి ప్రాముఖ్యత ఇవ్వాలని, పోలీస్‌స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు, పట్టణంలో వార్డుల సందర్శనలు పెంచాలని అన్నారు. జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మహిళానేరాలపై వేగంగా స్పందించి న్యాయం చేయాలని ఆదేశించారు. వివిధ దొంగతనాల కేసుల్లో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై సమీక్ష చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, వర్టికల్ డీఎస్పీ నారాయణనాయక్, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా 'పది' పరీక్షలకు సన్నద్ధం కావాలి

చిట్యాల, ఫిబ్రవరి 18 : ప్రణాళికాబద్ధంగా చదివితేనే పదో తరగతి పరీక్షల్లో విజయం తథ్యమవుతుందని డీఈవో ముద్దమల్ల రాజేందర్ సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో పదో తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడుగగా వారు సరైన సమాధానం చెప్పడంతో విద్యా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆనందం వెలిబుచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రాజగోపాల్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీరామ్ రఘుపతి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కూచనపల్లి శ్రీనివాస్, బొమ్మ రాజమౌళి, నీలిమరెడ్డి, సుజాత, విజయలక్ష్మి, కల్పన, ఉస్మానలీ, మౌనిక, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

మొగుళ్లపల్లి : విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని డీఈవో ముద్దమల్ల రాజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల తోపాటు, మొట్లపల్లి, పిడిసిల్ల, ముల్కలపల్లి పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, హెచ్ఎంలు పింగిలి విజయపాల్‌రెడ్డి, నరసింహస్వామి, శ్రీనివాస్, మహేశ్, కోటేశ్వర్, శ్రీమంజరి, వెంకన్న, అనిల్‌కుమార్, సంపత్ ఉన్నారు.

పాఠశాలను సందర్శించిన ఏటీడీవో

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 18 : మండల పరిధిలోని చిరుతపల్లి 1,2 పాఠశాలను మంగళవారం ఏటూరునాగారం ఏటీడీవో క్షేత్రయ్య సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డెన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణపై అసంతృప్తి

వెంకటాపూర్, ఫిబ్రవరి 18 : మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం తహసీల్దార్ గిరిబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. హెచ్ఎం శ్యాం ఉన్నత అధికారుల అనుమతి లేకుండా పాఠశాలకు గైర్హాజరయ్యారని, మధ్యాహ్న భోజన స్టాక్ రిజిస్టర్‌ను నెల రోజుల నుంచి అప్‌డేట్ చేయలేదన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థుల హాజరు పట్టిక సరిగా నమోదు చేయడం లేదని, మాత్రశాలలు అపరిశుభ్రంగా ఉన్నాయని, నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని తహసీల్దార్ తెలిపారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

ములుగురూరల్, ఫిబ్రవరి 18 : మండలంలోని పత్తిపల్లి గ్రామంలో మంగళవారం సేవాలాల్ గోరుమాటి మఠాధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భోగ్ బండారో, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. కిషన్ మహారాజ్ పూజలు నిర్వహించగా బంజారాలు కుటుంబ సమేతంగా హాజరై మొక్కులు చెల్లించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, పోరిక రాజ్‌కుమార్, రాహుల్, హరిలాల్, బాబు, రవివర్మ, గ్రామ పెద్దలు నందనాయక్, భీమానాయక్, హేమ్లాల్, సారయ్య, ప్రతాప్‌సింగ్, ఇస్లావత్ భద్రు, పుష్ప, రవీందర్, ప్రవీణ్‌కుమార్, రాజేందర్, రాజేశ్, రాకేశ్, జితేందర్, బాబురాం, అఖిల్, శివ, సురేశ్, రాజేందర్, నరేశ్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలో ఫెస్ట్‌డే

ములుగురూరల్, ఫిబ్రవరి 18 : ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలో మొదటి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఫెస్ట్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ టీఎస్ దివాకర హాజరై ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, వైద్యులు, టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

ములుగురూరల్, ఫిబ్రవరి 18 : జంగాలపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన హర్ష వర్ధన్ అనే విద్యార్థిని హెచ్ఎం శ్యామల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఎస్ఎంఎంఎస్ ఎంట్రెన్స్‌లో జిల్లా స్థాయిలో 15మంది విద్యార్థులు ఎంపిక కాగా ఓపెన్ కేటగిరిలో హర్షవర్ధన్ 6వ స్థానంలో నిలిచాడని తెలిపారు.

ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టిపెట్టాలి

వాజేడు, ఫిబ్రవరి 18 : ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టిపెట్టాలని ములుగుజిల్లా విద్యాశాఖ ఏఎంవో మల్లారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట మండలాల ఉపాధ్యాయులకు నిర్వహించిన ఇంటర్ యాక్టివ్ ప్లాట్ ప్యానల్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో తేజావత్ వెంకటేశ్వరరావు, హెచ్ఎం సోయం ఆనందరావు, హిందీ రిసోర్స్ పర్సన్‌లు పోరిక స్వరూప్‌సింగ్, జాకీర్‌అలీ, బాలాజీ, అశోక్, రమేశ్, సుజాత, ఉపాధ్యాయులు లక్ష్మీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

భోజన సౌకర్యాలు మెరుగు పరచాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అల్పాహారం, భోజన సౌకర్యాల అమలును మరింత మెరుగుపరిచేందుకు మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. మంగళవారం మండల ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సంక్షేమ వసతి గృహాల్లో అల్పాహారం, భోజన సౌకర్యాలు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసే అంశాలపై కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించాలని, ఇదొక నిరంతర ప్రక్రియగా జరగాలని సూచించారు. ఆహార పదార్థాల శుభ్రత, పోషక విలువలు, వంటగదుల నిర్వహణ, భోజన పరిమాణం, మెనూ అమలు తదితర అంశాలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అలాగే టీచింగ్ సిబ్బంది సమయ పాలనను క్షుణ్ణంగా పరిశీలించాలని, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి..

భూపాలపల్లి రూరల్/ ములుగు రూరల్ : మంచి నీటి కొరత ఉన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం, హైదరాబాద్ నుంచి వేసవిలో తాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా చేపట్టాల్సిన చర్యలు, యాసంగిలో సాగునీరు, రైతు భరోసా, సంక్షేమ వసతి గృహాల తనిఖీ, ప్రజాపాలన కుటుంబ సర్వే దరఖాస్తులు తదితర అంశాలపై ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్లు రాహుల్‌శర్మ, దివాకర జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. యూరియా రైతులకు అందుబాటులో ఉండని, క్రమం తప్పకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మంచి నీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, స్థానిక వనరులను గుర్తించాలని, లీకేజీలు అరికట్టాలని ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి ఐడీవోసీలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, విద్యుత్‌శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని, సమగ్ర నివేదికలతో హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, సంపత్‌రావు, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, ఆర్డీవో వెంకటేశ్, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్యూర్‌నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈలు తిరుపతి, యాదగిరి, ఆర్డీవో రవి పాల్గొన్నారు.

వధూవరులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

కృష్ణ కాలనీ, ఫిబ్రవరి 18 : భూపాలపల్లి పట్టణంలోని రిటైర్డ్ సింగరేణి కార్మికుడు రాయిశెట్టి కనకయ్య-పద్మ దంపతుల కుమారుడు కార్తీక్ బాబు-వర్షిక వివాహ రిసెప్షన్‌కు, బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన వీరమనేని వసంత-సుధాకర్‌రావు దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్‌కు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ వైస్‌చైర్మన్ గండ్ర హరిశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, మాజీ కౌన్సిలర్ మేకల రజిత మల్లేశ్, భూపాలపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహిళలు జాగ్రత్తలు పాటించాలి

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 18 : ఆరోగ్యపరంగా మహిళలు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారిణి భవ్యశ్రీ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆరోగ్య మహిళా కేంద్రంలో 81మంది మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. అదేవిధంగా నూగూరు, అలుబాక, మరికాల, రాచపల్లి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో వైద్యాధికారులు ఆశీశ్, వినయ్ సిబ్బంది యాకమ్మ, రామలక్ష్మి పాల్గొన్నారు.

వంద పడకల సౌకర్యం కల్పించాలి

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 18 : వెంకటాపురం వైద్యశాలలో 100పడకల సౌకర్యం కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అదనపు ఇన్‌చార్జి తడికల శివకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి మాట్లాడారు. సీహెచ్‌సీలోని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండ చరణ్, కుమ్మరి రాంబాబు, గణేశ్‌చారి, సతీశ్, వెంకటేశ్, నారాయణమూర్తి, తాటి సంజయ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్ష

కాటారం, ఫిబ్రవరి 18 : కాటారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఆన్‌లైన్ విధానంలో రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. మండల విద్యాధికారి శ్రీదేవి ముఖ్యతిథిగా హాజరై ప్రారంభించారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థులను సన్మానించారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన మణిదీప్, అలేఖ్య, అభిరాం, కల్యాణ్‌లు ఆన్‌లైన్ పరీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఉమారాణి, ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాజబాబు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాజేందర్, రాజయ్యలు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపు ముందు రైతు నిరసన

మల్హర్, ఫిబ్రవ 18 : మండల కేంద్రమైన తాడిచర్లలోని ఓ ఫర్టిలైజర్ షాపు ముందు మంగళవారం అదే గ్రామానికి చెందిన మేనం మొగిలి రైతు దంపతులు నిరసనకు దిగారు. ఇరువై రోజుల క్రితం షాపు యజమాని ఇచ్చిన గడ్డి మందు వల్ల తన పొలం ఎండి పోయిందని, పెద్ద మనుషుల సమక్షంలో నష్టపరిహారం వారం రోజుల్లో ఇవ్వడానికి నిర్వాహకుడు ఒప్పుకున్నట్లు రైతు తెలిపాడు. గడువు దాటినా పరిహారం ఇవ్వకుండా దాటవేస్తున్నాడని నిరసనకు దిగినట్లు తెలిపారు. దీంతో మహిళా రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. చివరకు షాపు నిర్వాహకుడు పంట నష్టపరిహారం ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

అంగన్‌వాడీ టీచర్ దురుసు ప్రవర్తన

ములుగురూరల్, ఫిబ్రవరి 18 : అంగన్‌వాడీ టీచర్ తల్లిపై దురుసుగా ప్రవర్తించిన తీరు ములుగులోని సుభాష్‌కాలనీలో చోటుచేసుకుంది. సదరు తల్లిదండ్రులు కోరె అరవింద్-కావ్య తెలిపిన ప్రకారం.. తమ పాపను అంగన్‌వాడీ సెంటర్‌లో వదిలి మధ్యాహ్న సమయంలో పాప విషయమై ఫోన్ చేసి టీచర్ కావ్యను అడుగగా ఇంత చిన్న అమ్మాయిని సెంటర్‌కు పంపిస్తారా..? అంటూ దురుసుగా మాట్లాడిందన్నారు. విషయాన్ని డీడబ్ల్యూవోకు ఫిర్యాదు చేయగా స్పందించిన ఆమె సూపర్‌వైజర్‌ను కేంద్రానికి పంపించి విచారణ జరిపించారన్నారు. తప్పుఒప్పుకున్న టీచర్ తల్లికి క్షమాపణ చెప్పిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని సూపర్‌వైజర్ టీచర్‌ను హెచ్చరించినట్లు వారు తెలిపారు. తమపై దురుసుగా ప్రవర్తించిన టీచర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

కస్తూర్బా బాలికల విద్యాలయంలో తనిఖీ

కాటారం, ఫిబ్రవరి 18 : కాటారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మండల ప్రత్యేక అధికారి, డీఆర్డీవో నరేశ్ మంగళవారం తనిఖీ చేశారు. వంట గది, సామగ్రి, మరుగుదొడ్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఎస్ సుందర్‌రాజ్‌యాదవ్

మాట్లాడుతున్న స్వతంత్ర అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్

భూపాలపల్లి రూరల్/టేకుమట్ల, ఫిబ్రవరి 18 : అన్యాయాన్ని ప్రశ్నించడంలో, న్యాయమైన హక్కులను సాధించడంలో ఎప్పుడూ ముందుంటానని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఎస్ సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాల, మాంటిస్సోరీ ఉన్నత పాఠశాలలను సందర్శించి తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, 19వ నంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని లెక్చరర్స్, టీచర్స్‌ను ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా మీడియాతో సుందర్ రాజ్‌యాదవ్ మాట్లాడుతూ తను గెలుపొందిన వెంటనే ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసేలా మాస్తానని, పెండింగ్ డీఏలను విడుదల చేసేలా చర్యలు చేపడుతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపల్ హరికృష్ణ, లెక్చరర్స్ పాల్గొన్నారు.

అలాగే ప్రచారంలో భాగంగా సుందర్‌రాజ్‌యాదవ్ మంగళవారం టేకుమట్ల మండలంలోని కేజీబీవీ పాఠశాలకు రాగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆయనకు స్వాగతం పలికి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, మాజీ వైస్ఎంపీపీ ఐలయ్య, మండల నాయకులు ఆది రఘు, ఉద్దమారి మహేశ్, ఉమేందర్ రావు, రాజేందర్, మహేశ్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్‌రెడ్డిని ఓడించాలి

ప్రజా సంఘాల నాయకుల విన్నపం

కాటారం, ఫిబ్రవరి 18 : కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని ఓడించాలని ప్రజాసంఘాల నాయకులు పోచయ్య పిలుపునిచ్చారు. కాటారం మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి తెలంగాణ, ఏపీలలో సుమారు 60 బ్రాంచీలను నడిపిస్తున్నాడని, అందులో చదువుతున్న విద్యార్థులను ఫీజుల పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేస్తుంటాడన్నారు. కేవలం తన వ్యాపార విద్యాసంస్థలను అభివృద్ధి చేసుకోవడానికి తప్ప నిరుద్యోగుల సమస్యలపై కనీస అవగాహన లేదన్నారు. ఈ ఎన్నికల్లో ఆయన్ను ఓడించాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు అక్కల బాపు, పీక కిరణ్, బాపు పాల్గొన్నారు.

రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

వెంకటాపూర్, ఫిబ్రవరి 18 : రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని భూపాలపల్లి డీఈఈ వెంకటేశం అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా పలు సూచనలు చేశారు. కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల మోటార్లు ఎక్కువకాలం పాడవకుండా ఉంటాయని, వోల్టేజ్ హెచ్చుతగ్గులను నివారిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ములుగు ఏడీఈ వేణుగోపాల్, ఏఈ రమేశ్, ఏఎల్ఎంలు కృష్ణాకర్, రమేశ్, సురేశ్, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగంపై అవగాహన

ములుగురూరల్, ఫిబ్రవరి 18 : ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలోని రైతులకు విద్యుత్ వినియోగంపై విద్యుత్‌శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం అవగాహన కల్పించారు. కెపాసిటర్ బిగించడం వల్లన కలిగే లాభాలు, ఎలక్ట్రికల్ పరికరాలకు ఎర్తింగ్ పద్ధతులు తదితర అంశాలపై సర్వీస్ వైర్ నాణ్యత, గృహజ్యోతి వినియోగాలపై వివరించారు.

రూ.10లక్షల ప్రమాదబీమా చెక్కు అందజేత

లబ్ధిదారురాలికి బీమా చెక్కు అందజేస్తున్న తపాల శాఖ ఉద్యోగులు

ములుగురూరల్, ఫిబ్రవరి 18 : ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన తేజావత్ ద్వాలీకి రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కును తపాలశాఖ ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు మేనేజర్ ధనుగురి ప్రమోద్, సబ్ డివిజన్ హెడ్ దయానంద్, మెయిల్ ఓవర్ అశోక్ మంగళవారం అందజేశారు. వారు మాట్లాడుతూ గత సంవత్సరం ద్వాలీ కుమారుడు రూ.520లతో ప్రమాదబీమా తీసుకున్నాడని తెలిపారు. ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా బీమా చెక్కు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లింగమూర్తి, జీపీ కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, ఈడీఎంసీ అంకూస్, మాస్టర్, ప్రదీప్, సురేందర్, రాజశేఖర్, సుప్రికి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఒకరికి రిమాండ్

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18 : మద్యం తాగి వాహనం నడిపిన కేసులో అల్వాల వంశీని భూపాలపల్లి కోర్టులో మంగళవారం హాజరుపరచగా అతనికి జడ్జి రెండు రోజుల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారని సీఐ నరేశ్‌కుమార్ తెలిపారు. మద్యం తాగి వాహనం నడపొద్దన్నారు.

జాతీయలోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

గణపురం, ఫిబ్రవరి 18 : జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో మార్చి 8న నిర్వహించనున్న జాతీయలోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కరించనున్నట్లు డిప్యూటీ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ కంప అక్షయ, జీ ప్రియాంక తెలిపారు. మంగళవారం గణపురం మండలంలోని చెల్వూర్ రస్తాలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ లక్ష్యమన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పేరూరు పీహెచ్‌సీ, ఆశ్రమపాఠశాలను సందర్శించిన డీఎంహెచ్‌వో

- **హాస్టల్ కిచెన్, విద్యార్థులు నిద్రించే గదుల పరిశీలన**
- **వైద్యసిబ్బందికి పలు సూచనలు**
- **విద్యార్థి వినీత్ మృతిపై ఆరా**

పేరూరులో హెచ్ఎం, వార్డెన్లతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

వాజేడు, ఫిబ్రవరి 18 : మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతోపాటు ఆశ్రమపాఠశాలను మంగళవారం జిల్లా వైద్యాధికారి(డీఎంహెచ్‌వో)గోపాల్‌రావు ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సీలో రోగులకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీసి రిజిస్టర్లు పరిశీలించారు. అందుబాటులో ఉండి సేవలు అందించాలని వైద్యసిబ్బందికి సూచించారు. అనంతరం ఆశ్రమపాఠశాలను సందర్శించి ఇటీవల మృతిచెందిన విద్యార్థి సోయం వినీత్ మృతికి గల కారణాలు వార్డెన్ శ్రీను, హెచ్ఎం నారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించి సకాలంలో మందులు అందించాలని సూచించారు. పిల్లల సిక్ రిజిస్టర్ తనిఖీచేసి విద్యార్థుల ఆరోగ్